ప్రజల చెంతకే వైద్యసేవలు


40వ వార్డులో రూ.96లక్షలతో నిర్మించిన యూపీహెచ్‌సీ



63వ వార్డులో రూ.78 లక్షలతో నిర్మించిన యూపీహెచ్‌సీ

డెవలప్‌మెంట్ వాచ్


యూపీహెచ్‌సీలోని లేబొరేటరీ గది

వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులొచ్చాయి. పేదల ఆరోగ్యానికి పూర్తి భరోసా లభించింది. పేదల చెంతకే వైద్య సేవలందుతున్నాయి. ప్రజల సౌకర్యార్థం యూపీహెచ్‌సీలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు అందుబాటులో వచ్చాయి. అన్ని వైద్య పరీక్షలు ఇక్కడే నిర్వహించే అధునాతన ల్యాబ్‌లు సమకూరాయి. పశ్చిమ నియోజకవర్గంలో పేదలకు వైద్య సేవలు పూర్తిస్థాయిలో అందుతున్నాయంటే అది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చలువేనని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

– గోపాలపట్నం/సింథియా


గోపాలపట్నం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో రోగులు (ఫైల్)


రూ. 5.5 కోట్లతో నిర్మించిన గోపాలపట్నం కమ్యూనిటీ హెల్త్ సెంటర్

ప్రత్యర్థి గుండెల్లో గుబులు పుట్టేలా..

- ర్యాలీకి భారీగా తరలివచ్చిన యువత
- ఇది ప్రజల అభిమానానికి నాంది
- వైఎస్సార్ సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్


స్థానికులతో మాట్లాడుతున్న ఆడారి ఆనంద్‌కుమార్


పద్మనాభనగర్‌లో అభిమానుల స్వాగతం

గోపాలపట్నం: అభిమానులు, ప్రజలు, పార్టీ శ్రేణులు చూపుతున్న ఆదరాభిమానాలు ఎప్పటికీ మర్చిపోనని వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో జీవీఎంసీ 92 వార్డులో మంగళవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. వెంకటాపురం మేహాద్రి గెడ్డ కాలనీ నుంచి ర్యాలీ ప్రారంభమైంది. ముందుగా అభయాంజనేయ ఆలయంలో ఆడారి ఆనంద్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ వార్డులో ప్రజలు చూపిస్తున్న అభిమానం మరింత ఉత్తేజాన్నిస్తోందన్నారు. పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్తగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవాకార్యక్రమాలు నిర్వహించానని, రూ.265 కోట్లతో అభివృద్ధి పనులు చేసినట్టు గుర్తు చేశారు. తాను ఎమ్మెల్యేగా ఉంటే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. పశ్చిమను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. బెహరా భాస్కరరావు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీకి వస్తున్న ఆదరణ చూసి ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు. బైక్ ర్యాలీకి యువకులు స్వచ్ఛందంగా తరలిరావడం ఆనందంగా ఉందన్నారు. టీడీపీ ఎమ్మెల్యే గణబాబు పదేళ్లలో చేసిందేంటో? చెప్పే పరిస్థితి లేదన్నారు. ఇలాంటి నాయకుడ్ని గెలిపించుకుంటే ఆయనకు ఆదాయం ప్రజలకు ఏడుపులే మిగులుతాయని తీవ్ర స్థాయిలో విమర్శించారు. కరోనా సమయంలో ఇంటి గేటుకు తాళాలు వేసి పరారైన గణబాబుకు ఓట్లతో గట్టిగా బుద్ధి చెప్పాలన్నారు. ప్రజలకు సేవ చేసే ఆడారి ఆనంద్‌కుమార్‌ను, అలాగే ఎంపీ అభ్యర్థిగా బొత్స ఝాన్సీని గెలిపించుకుని విశాఖను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు.

అడుగడుగునా జననీరాజనం

మేహాద్రి గెడ్డ నుంచి ప్రారంభైన ర్యాలీ ఎస్సీబీసీ కాలనీ, కంపరపాలెం, పద్మనాభనగర్, జనతా కాలనీ, నందమూరినగర్, సాయినగర్, వెంకటాపురం, అజంతా పార్క్, శ్రీనుబాబునగర్, శ్రీరామ్‌నగర్, ప్రశాంతినగర్ మీదుగా సాగింది. ప్రతీ చోట స్థానికులు హారతులతో ఆడారి ఆనంద్‌కుమార్‌కు పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. తప్పెట గుళ్లు, చిడతల డ్యాన్స్‌లతో కళకారులు అలరించారు. కార్యక్రమంలో 92వ వార్డు అధ్యక్షుడు అప్పలస్వామి నాయుడు, ఎన్నికల పరిశీలకురాలు పేడాడ రమణి కుమారి,అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు అభిమానులు, బూత్ కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.


ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు


ర్యాలీలో అలరించిన చిడతల కళాకారులు

ఆశీర్వదించండి.. అండగా ఉంటాం

మంత్రి బొత్స సత్యనారాయణ


మాట్లాడుతున్న మంత్రి బొత్స

విశాఖ విద్య: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అయ్యేలా ఆశీర్వదించి, ప్రతీ ఒక్కరూ ఫ్యాను గుర్తుకు ఓటేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. విజయనగరం, చీపురుపల్లి పరిసర ప్రాంతాల నుంచి వలస వచ్చి ఎన్ఏడీ ఏరియాలో స్థిర పడిన కుటుంబాలతో మంగళవారం 52వ వార్డు కరాస వేమన సంక్షేమ సంఘం భవనంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ ఆధ్వర్యంలో క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ రాము అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ఎంపీగా పోటీలో ఉన్న తన భార్య ఝాన్సీ,అదే విధంగా పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న ఆడారి ఆనంద్ కుమార్‌ను గెలిపించాలన్నారు. చీపురుపల్లి నియోజకవర్గంలో ఓటు ఉన్న వారు పోలింగ్ రోజు తప్పనిసరిగా అక్కడికి వెళ్లి, వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు ఓటు వేయాలన్నారు. డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ మాట్లాడుతూ ఈ ఆరు రోజులు ఎంతో కీలకమని, వైఎస్సార్ సీపీ క్యాడర్ అంతా మరింత అప్రమత్తమై మన అభ్యర్థుల గెలుపునకు ప్రజల మద్దతు కూడగట్టాలన్నారు. విశాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు జీవీఎంసీ షెల్టర్‌లో ఆశ్రయం


ఆస్పత్రి వద్ద బాధితులతో మమత

విశాఖ విద్య: ఫుట్‌పాత్‌లపై ఉన్న మానసిక దివ్యాంగులకు బుచ్చిరాజుపాలెం జీవీఎంసీ షెల్టర్‌లో ఆశ్రయం కల్పించారు. ఎయిర్‌పోర్ట్ నుంచి అనకాపల్లి దారిలో ఫుట్‌పాత్‌లపై ఉన్న తొమ్మిది మందిని జీవీఎంసీ షెల్టర్‌కు తరలించి, వారికి తగిన సౌకర్యాలు కల్పించినట్లు షెల్టర్ మేనేజర్ ఎల్లేటి మమత తెలిపారు. వీరిలో ఇరువురికి ఆరోగ్యం బాగాలేకపోవడంతో మంగళవారం నగరంలోని మానసిక వైద్యశాలకు తీసుకెళ్లి వైద్యం చేయించినట్లు తెలిపారు. వారిని ఆస్పత్రిలోనే ఉంచి వైద్య సేవలు అందించేలా ఏర్పాట్లు చేశామని, పూర్తిగా కోలుకున్న తరువాత వారి బంధువులకు అప్పగించనున్నట్లు తెలిపారు.

వైఎస్సార్ సీపీ గెలిస్తేనే సంక్షేమ పథకాలు


ప్రచారంలో పాల్గొన్న జియ్యాని శ్రీధర్, ఆనంద్ సతీమణి మాలతి

విశాఖ విద్య: వైఎస్సార్ సీపీ గెలిస్తేనే సంక్షేమ పథకాలు మళ్లీ ఇంటితలుపు తడతాయని డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ అన్నారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఆడారి ఆనంద్ కుమార్, బొత్స ఝాన్సీను గెలిపించాలని కోరుతూ 52వ వార్డులో మంగళవారం ఇంటింటికీ తిరిగి ప్రజానీకాన్ని ఓట్లు అభ్యర్థించారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ సతీమణి మాలతి కూడా పాల్గొన్నారు. వార్డు పరిధిలోని శాంతినగర్, వుడా లే అవుట్ కాలనీ,అంబేడ్కర్ నగర్ ఏరియాల్లో పర్యటించి తన భర్త ఆనంద్ కుమార్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా శ్రీధర్, విశాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లా కృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఈసారి వైఎస్సార్ సీపీ గెలుపు ఖాయమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ వార్డు అధ్యక్షుడు జియ్యాని మారుతీ, నాయకులు జీ. రామకృష్ణ, శ్రీదేవి వర్మ, జియ్యాని విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


పార్కులో ఓటు అభ్యర్థిస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీధర్

పార్కుల్లో విస్తృత ప్రచారం: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు గెలుపు కోరుతూ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ మంగళవారం సాయంత్రం వార్డు పరిధిలోని పార్కుల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. పార్కులకు వచ్చిన వారికి వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోను అందజేసి, ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీలోకి మువ్వల బ్రదర్స్


పార్టీలో చేరిన వారితో ఆడారి ఆనంద్‌కుమార్, తిప్పల గురుమూర్తిరెడ్డి

మల్కాపురం : జీవీఎంసీ 59వ వార్డు గాజువాక ఆర్టీసీ డిపో సమీపాన గల శ్రీకృష్ణసాయినగర్ (పాతచెక్‌పోస్టు ఏరియా)ప్రాంతానికి చెందిన ముప్వల హనుబాబుయాదవ్, ముప్వల కృష్ణారావుయాదవ్‌లు (ముప్వల బ్రదర్స్) వారి వారి కుటుంబ సభ్యులతో మంగళవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. నక్కవానిపాలెం పార్టీ కార్యాలయంలో ఇండ్రస్ట్రియల్ ఏరియా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు పుర్రె సురేష్‌యాదవ్ సమక్షంలో పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్, పార్టీ రాష్ట్ర నాయకులు తిప్పల గురుమూర్తిరెడ్డిలు కండువాలను కప్పి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి తమ వంతు కృషి చేస్తామని ముప్వల బ్రదర్స్ వెల్లడించారు.

ఘనంగా నూకాంబిక అమ్మవారి పండగ మహోత్సవం


నూకాంబిక అమ్మవారి సారెను ఊరేగిస్తున్న మహిళలు

సింధియా : జీవీఎంసీ 40వ వార్డు పరిధి ఏకేసీకాలనీలోని నూకాంబిక అమ్మవారి నెల పండగ మహోత్సవాలు వార్డు కార్పొరేటర్, ఆలయ ధర్మకర్త గుండపు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం ఎంతో వైభవంగా జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా ఉదయం 5 గంటల నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం భారీ బాణసంచాతో తప్పెటగుళ్లతో నూకాంబిక అమ్మవారి సారె, ఘటాల ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.

విప్లవజ్యోతి అల్లూరికి నివాళి


అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బల్ల లక్ష్మణరావు

సింధియా : జీవీఎంసీ 62వ వార్డు పరిధి అల్లూరి సీతారామరాజుకాలనీలో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు బల్ల లక్ష్మణరావు ముఖ్య అతిథిగా పాల్గొని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెల్లదొరల గుండెల్లో రైళ్లు పరిగెట్టించి, బ్రిటిషు వారికి ముచ్చెమటలు పట్టించిన మన్యంవీరుడు పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు.

వార్డుల్లో ప్రచార హోరు


ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ రామ్మోహనరెడ్డి


ఓటర్లకు మేనిఫెస్టోను వివరిస్తున్న వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు


నరసింహానగర్‌లో స్థానికులతో మాట్లాడుతున్న బెహరా భాస్కరరావు


పి.వి.సురేష్‌తో కలిసి ప్రచారం చేస్తున్న ఆడారి ఆనంద్‌కుమార్ మేనకోడలు రోహిణి

సింథియా : రాష్ట్రంలోని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటు అది ఒక్క సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యపడుతుందని 40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు అన్నారు. ఈ మేరకు జీవీఎంసీ 40వ వార్డు పరిధిలోని పలు ప్రాంతాల్లో వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో పేదల బతుకులు పూర్తిగా మారిపోయాయన్నారు. జగనన్న అందరి కష్టాలను స్వయంగా చూసే నవరత్నాల పథకాలకు శ్రీకారం చుట్టి వంద శాతం అమలు చేశారన్నారు. అభివృద్ధి, సంక్షేమం చూసి వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

సంక్షేమ సారథి జగన్

గడిచిన ఏడేళ్లలో ఎన్నో సంక్షేమ పథకాలతో పేదలను ఆదుకున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని 62వ వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు బల్ల లక్ష్మణరావు అన్నారు. మంగళవారం 62వ వార్డు ఎన్టీఆర్‌కాలనీలో గడప గడపకు వెళ్లి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు భీశెట్టి గణేష్, నాయకులు చిన్నారావు, నీలంరాజు, భాస్కర్‌రాజు, రఘు, గృహసారథులు, ఆయా పోలింగ్ బూత్‌ల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

63వ వార్డులో ..

63వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇంచార్జ్ పిలక రామ్మోహనరెడ్డి ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌ను, విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వార్డు నాయకులు సూరాడ పెంటారావు, బోని ఈశ్వరరావు, అదపాక అప్పారావు, అనిల్, త్రినాథ్ పాల్గొన్నారు.

నరసింహానగర్‌లో బెహరా ప్రచారం

గోపాలపట్నం: జీవీఎంసీ 92వ వార్డు నరసింహానగర్‌లో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బెహరా భాస్కరరావు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రాంతంలో ఇంటింటికి వెళ్లి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్, ఎంపి అభ్యర్థి బొత్స ఝాన్సి లక్ష్మిని గెలిపించాలని కోరారు.

ప్రజాపార్టీ అభ్యర్థి ప్రచారం

ఉత్తరాంధ్ర ప్రజా పార్టీ ఎంపీ అభ్యర్థి మెట్టా రామారావు జీవీఎంసీ 92వ వార్డు వెంకటాపురంలో ప్రచార వాహనంలో తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.


వెంకటాపురంలో ప్రచారం చేస్తున్న రామారావు

చంద్రబాబు మాటలు నమ్మి మోసపోవద్దు


ఓటు అభ్యర్థిస్తున్న పిల్లా రమాకుమారి

మల్కాపురం : జీవీఎంసీ 58వ వార్డు పరిధి పిలక వానిపాలెం, ఉప్పరకాలనీ తదితర ప్రాంతాల్లో యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ చైర్మన్ పిల్లా రమాకుమారి విస్తృతంగా ప్రచారం చేశారు. పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

ఆయా ప్రాంతాలలో డోర్ టూ డోర్ ప్రచార కార్యక్రమాలను చేపట్టారు. ఆమె మాట్లాడుతూ చంద్రబాబు మాటలను నమ్మి ప్రజలు ఓటు వస్తే నిండా మోసపోయినట్టే అని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు,గృహసారథులు, సచివాలయా కన్వీనర్లు పాల్గొన్నారు. అలాగే 59వ వార్డు నక్కవానిపాలెం ప్రాంతంలో దేవర అప్పలరాజుయాదవ్, ఉరుకూటి బంగారాజుయాదవ్, ఉరుకూటి శారదయాదవ్ ప్రచారం చేశారు. 61వ వార్డు మల్కాపురం నగరాలవీధి,పల్లివీధి ప్రాంతాల్లో పార్టీ జేసీఎస్ కన్వీనర్ భోగవల్లి నాగభూషణం, ఎం.అప్పారావులు డోర్ టూ డోర్ వెళ్లి ఆడారి ఆనంద్‌కుమార్ గెలుపు కోరుతూ ప్రచారాన్ని చేపట్టారు. 60వ వార్డు జవహర్‌నగర్ ప్రాంతంలో వార్డు కార్పొరేటర్ పి.వి.సురేష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు వై.అశోక్,బుజ్జి తదితరులు ప్రచారం చేశారు.

పక్కాగా హోం ఓటింగ్ ప్రక్రియ

ఆర్వో, జేసీ కె.మయూర్ అశోక్


మాట్లాడుతున్న ఆర్వో మయూర్ అశోక్

మహారాణిపేట: విశాఖ తూర్పు నియోజకవర్గంలో మంగళవారం ప్రారంభమైన హోం ఓటింగ్ ప్రక్రియను పక్కాగా చేపట్టాలని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ సంబంధిత ఎన్నికల అధికారులను ఆదేశించారు. హోం ఓటింగ్‌పై నోడల్ అధికారులు, హోం ఓటింగ్ బృందాలు, సెక్టార్ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జేసీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోం ఓటింగ్ ప్రక్రియపై అధికారులకు అవగాహన అవసరమన్నారు. హోం ఓటింగ్ బృందాలు అనుసరించాల్సిన విధి విధానాలు, మార్గదర్శకాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ ఓటింగ్‌లో వయోవృద్ధులు (85 సంవత్సరాలు పైబడినవారు), దివ్యాంగులు ఇంటి వద్దే ఓటు వేయనున్నందున సహనంతో విధులు నిర్వహించాలని సూచించారు. ఇందు కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బృందాలు సమష్టిగా పని చేయాలన్నారు. హోమ్ ఓటింగ్‌కు ఒక బాక్సు తీసుకువెళతారని, ఆ సమయంలో పోటీలో ఉన్న అభ్యర్థుల తరఫున ఏజెంట్లు ఉండేందుకు అవకాశం కూడా కల్పించినట్లు ఆర్వో వివరించారు. మంగళ, బుధవారాల్లో ఈ హోమ్ ఓటింగ్ ప్రక్రియ జరుగుతుందని, అందుబాటులో లేని వృద్ధులు, దివ్యాంగులు కోసం గురువారం మరో అవకాశం కల్పిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో నోడల్ అధికారులు, హోం ఓటింగ్ బృందాలు, సెక్టార్ అధికారులు, వివిధ రాజకీయ పక్షాలు, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బాలలకు సదుపాయాలు కల్పించాలి

సింహాచలం: ఈ నెల 10న సింహగిరిపై జరిగే వరాహ లక్ష్మీనృసింహస్వామి చందనోత్సవానికి బాలలు కూడా వచ్చే అవకాశం ఉన్నందున వారు ఇబ్బంది పడకుండా ఏర్పాట్లు చేయాలని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు సూచించారు. కమిషన్ సభ్యుడు సభ్యుడు గొండు సీతారాంతో కలిసి మంగళవారం సింహగిరిపై దేవస్థానం ఈవో శ్రీనివాసమూర్తితో సమావేశమయ్యారు. చంటి పిల్లలకు పాలు పట్టేందుకు ప్రత్యేక క్యాబిన్లు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ ఎంఆర్.రాధ, దేవస్థానం ఏఈవోలు ఆనంద్‌కుమార్, నరసింగరావు, చైల్డ్ డెవలప్‌మెంట్ అధికారి రమణకుమారి, జిల్లా బాలల సంరక్షణ అధికారి లక్ష్మి, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా పునరుద్ధరణ

గోపాలపట్నం: గోపాలపట్నం 92వ వార్డు శ్రీరామ్‌నగర్‌లో విద్యుత్ తీగలపై కొబ్బరి కమ్మ పడడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. ఇక్కసారిగా మంటలు ఏర్పడి ఒక ఇంటి సర్వీస్ తీగ తెగిపోవడంతో స్థానికులు విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించి ఏఈ వెంటేశ్వర్లు సిబ్బందిని పంపి మరమ్మతులు చేపట్టారు. విద్యుత్ తీగలపై పడి ఉన్న కొబ్బరి కమ్మను తొలగించారు. విద్యుత్ సర్వీతీగలను పునరుద్ధరించారు.తక్షణం స్పందించినవిద్యుత్ సిబ్బంది స్థానికులు కృతజ్ఞతలుతెలిపారు.